# విశాఖలో ఎసిటి సంస్థ ఇంటర్నెట్ సేవలు ప్రారంభం

(వన్‌టౌన్-న్యూస్‌విజన్) :

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎఫ్‌టిటిహెచ్‌తో అపరిమిత వేగం, అత్యంత సమర్థవంతమైన ఇంటర్నెట్ సేవలు విశాఖలో ప్రారంభించామని ఎట్రియో కన్వర్జెన్స్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ సిఇఒ బాలా మల్లాడి పేర్కొన్నారు. ఎసిటి కంపెనీ తన ఇంటర్‌నెట్ సేవలు అందించడానికి మంగళవారం సాయంత్రం నోవాటెల్ హోటల్‌లో సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్‌నెట్ సేవలు అందించడానికి మనదేశంలో ఎసిటి 2000వ సంవత్సరంలో సంస్థ ప్రారంభమయ్యిందన్నారు. ఒక మిలియన్ వినియోగదారులతో బ్రాడ్‌బ్యాండ్, డిజిటల్ టీవీ, ఐపి టీవీ విభాగాలతో సేవలు అందిస్తూ ఎంతో పేరు, ప్రతిష్టలు సొంతం చేసుకున్నదన్నారు. ప్రపంచంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతలు కలిగిన ఐవిఎఫ్ఎ సంస్థ ఎసిటికి నిధులు సమకూర్చి ఆధునిక టెక్నాలజీ సమకూర్చిందన్నారు. బయోకాన్, రేడియో సిటీ, హెడ్‌డిఎఫ్‌సి, మేరు, మహీంద్ర హ్యుండాయ్, టిటికె హెల్త్‌కేర్ యూనిట్లు ఈ సంస్థ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలియజేశారు. విశాఖలో ఎసిటి ఉనికిని విస్తరించడానికి మార్కెట్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. రాష్ట్రంలో తమ సంస్థ ఇంటర్నెట్ సేవలు అందిస్తున్న విశాఖ నాల్గవ నగరం అవుతుందని, గ్రూప్ స్థాయిలో 7వ నగరం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో నెల్లూరు, ఏలూరు, విశాఖ అత్యంత బాధ్యత గల ఎంఎస్‌ఒగా ఎసిటి సంస్థ పని చేస్తుందన్నారు. ప్రగతిశీల విధానంతో పని చేయాలనే సంస్థ తత్వానికి అనుగుణంగా 40 ఎంబిక్యూఎస్ పథకాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ ప్లాన్ ద్వారా అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు విశాఖలో అందించనున్నట్టు వివరించారు. నెలకు 549 రూపాయలతో 5 ఎంబిక్యూఎస్ మొదలై 80 ఎంబిక్యూస్ అత్యంత ఉపయోగకరమైన పథకాలను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. అత్యున్నత డౌన్‌లోడ్ సదుపాయాలు వున్నాయన్నారు. ఈ సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుందర్రాజు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. మరింత సమాచారం కోసం 7760822733, 9902539157 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.